క్లుప్తంగా

నేడు చీమకుర్తి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

చీమకుర్తి: చీమకుర్తి మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని శనివారం ఉదయం 11 గంటలకు చీమకుర్తి మండల పరిషత్ సమావేశపు హాలులో నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించే ఈ సమావేశానికి ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, వివిధ శాఖల అధికారులు నివేదికలతో హాజరుకావాలని కోరారు.

రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని గెలిపించాలి



సమావేశంలో పాల్గొన్న సంక్షేమ పథకాల లబ్ధిదారులు

సంతనూతలపాడు (చీమకుర్తి): సంతనూతలపాడు మండలం పేర్నమిట్టలోని వడియరాజు పాలెంలో జేసీఎస్ నాయకుడు కత్తినేని శ్రీనివాసరెడ్డి శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశానికి వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి, వడ్డెర ఫైనాన్స్ ఫెడరేషన్ డైరెక్టర్ పల్లపు మహేష్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ఐదు సంవత్సరాలుగా జగనన్న చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. రాబోయే ఎన్నికల్లో జగనన్నకు తోడుగా పథకాలు పొందిన ప్రతిఒక్కరూ నిలబడి జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని తీర్మానించారు. కార్యక్రమంలో మండల బీసీ కన్వీనర్ గుంజి ఏడుకొండలు, వడ్డెర నాయకులు బండారు సుబ్బారావు, సంక్షేమ పథకాల లబ్ధిదారులు పాల్గొన్నారు.

రంజాన్ స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు



రంజాన్ తోఫా అందజేస్తున్న దోస్తీ ఫౌండేషన్ చైర్మన్ మహబూబ్

ఒంగోలు టౌన్: పవిత్ర రంజాన్ స్ఫూర్తితో దోస్తీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ చైర్మన్ షేక్ మహబూబ్ తెలిపారు. శుక్రవారం స్థానిక కొత్త కూరగాయల మార్కెట్ వద్ద గల రెడ్‌క్రాస్ కార్యాలయ ఆవరణలో నగరానికి చెందిన 150 నిరుపేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా అందజేశారు. బియ్యం, కందిపప్పు, వంటనూనె, పంచదార, నెయ్యితో కూడిన 12 రకాల కిట్లు పంపిణీ చేశారు. ఈ ఏడాది 10వ తరగతి విద్యార్థినులకు మెటీరియల్ అందజేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో షేక్ జానీ, నత్తల శ్రీనివాసరావు, మస్తాన్‌రావు, షేక్ నాగుర్ షరీఫ్, రామయ్య, జడా శ్రీనివాసరావు, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయం బాగుంది



ప్రకృతి వ్యవసాయ పంటలను పరిశీలిస్తున్న శ్రీనివాసరావు

కొత్తపట్నం: మండలంలో ప్రకృతి వ్యవసాయం ద్వారా పంటల సాగు బాగుందని రైతు సాధికార సంస్థ రాష్ట్ర డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ శ్రీనివాసరావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ నేచురల్ ఫార్మింగ్ ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ వి.సుభాషిణి ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలో సాగుచేస్తున్న ప్రకృతి వ్యవసాయ పంటలను ఆయన పరిశీలించి పలు వివరాలడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

జాతీయ ఉగాది కవి సమ్మేళనంలో ఒంగోలు గళం

ఒంగోలు మెట్రో: ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం (భారతీయ భాషా సంస్థ) ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం నెల్లూరు జిల్లా వెంకటాచలంలోని సంస్థ ప్రధాన కార్యాలయంలో క్రోధి నామ తెలుగు సంవత్సర జాతీయ ఉగాది కవి సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా పలువురు సాహిత్యవేత్తలు పాల్గొని కవితాగానం వినిపించారు. ఒంగోలుకు చెందిన రాము శర్మ, సాహితీవేత్త నెమ్మాని సీతారామమూర్తి, ఎర్రన సాహిత్య పరిషత్ అధ్యక్షుడు మైనంపాటి సాయికుమార్ పాల్గొన్నారు. వారిని భారతీయ భాషా సంస్థ సంచాలకులు (మైసూరు) శైలేంద్ర మోహన్, నెల్లూరు అధ్యయన కేంద్రం సంచాలకులు ఆచార్య మాడభూషి సంపత్ కుమార్, ఇతర ముఖ్య అతిథులు ఘనంగా సత్కరించారు.

ఓటును ఉపయోగించుకోవాలి

ఒంగోలు సెంట్రల్: ప్రజాస్వామ్యంలో తమ నాయకుడిని ఎన్నుకోవడానికి ప్రతిఒక్కరికీ ఓటు అనేది రాజ్యాంగం కల్పించిన ప్రధాన హక్కు అని, దానిని సక్రమంగా ఉపయోగించుకోవాలని బీజేపీ మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి బి.విజయరావు సూచించారు. విజయరావు, తీగల సత్యవతి ఆధ్వర్యంలో శుక్రవారం 15, 37 డివిజన్‌లలో పర్యటించి ఓటు హక్కుపై అవగాహన కల్పించారు.



బసవన్నపాలెంలో నివాళులర్పిస్తున్న మేరుగు చందన్, వైఎస్సార్ సీపీ నాయకులు



చీమకుర్తిలో నివాళులర్పిస్తున్న ఎంఆర్‌పీఎస్, ఎంఈఎఫ్ నాయకులు

జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళులు

మద్దిపాడు: మాజీ ఉపప్రధాని, ప్రముఖ స్వాతంత్య్ర సమరయోధుడు బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా మండలంలోని బసవన్నపాలెం ఎస్సీకాలనీలో శుక్రవారం ఆయన విగ్రహానికి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి మేరుగు నాగార్జున కుమారుడు చందన్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వైఎస్సార్ సీపీ స్థానిక నాయకులతో మాట్లాడారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మండవ అప్పారావు, పార్టీ ప్రధాన కార్యదర్శి వాకా కోటిరెడ్డి, పూనాటి చిన్న అప్పారావు, వైస్ ఎంపీపీ పైడిపాటి వెంకట్రావు, నాయకులు తేళ్ల పుల్లారావు, గుడ్డపాతల రవి, ఎంపీటీసీ దేవదాసు, సిద్ధయ్య, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

చీమకుర్తిలో...

చీమకుర్తి: జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకుని ఎంఆర్‌పీఎస్, ఎంఈఎఫ్ సంఘాల నాయకులు శుక్రవారం ఘనంగా నివాళులర్పించారు. చీమకుర్తి పోలీస్‌స్టేషన్ పక్కనే ఉన్న జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఎంఈఎఫ్ జాతీయ నాయకుడు బొంతా ఏసుదాస్, జేయాబోబు, జడ విజయకుమార్, చిట్టిబాబు, జక్రయ్య, వంశీ, స్థానికులు పాల్గొన్నారు.

ఉలిచిలో...

ఒంగోలు రూరల్: జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా మండలంలోని ఉలిచి తుఫాన్ సెంటర్ ఆవరణలో కొమ్ము సుబ్బారావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో గిరిజన ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు బాబూరావు తదితరులు పాల్గొని నివాళులర్పించారు. కొమ్ము శ్యామ్‌కుమార్, కొమ్ము శ్రీరాములు, మాజీ ఎంపీటీసీ సుధాకర్‌రావు, కోటేశ్వరరావు, నాని, నాగేశ్వరరావు, గ్రామ ఉపసర్పంచ్ తదితరులు పాల్గొన్నారు. ఇదే కార్యక్రమంలో మాదిగపల్లెకు చెందిన కావూరి విజయచంద్ర పీహెచ్‌డీ సాధించగా, ఘనంగా సన్మానించారు.

పలు సంఘాల ఆధ్వర్యంలో...

ఒంగోలు సెంట్రల్: నగరంలో పలు సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోలాస్ హోటల్ ఎదురుగా ఉన్న జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన జీవిత చరిత్రను, చేసిన సేవలను కొనియాడారు. ఎస్సీ, ఎస్టీ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు గేరా అజయ్‌బాబు, అంగలకుర్తి ప్రసాద్, నంబూరి సురేష్, వేసుపోగు కోటయ్య, వసంత్‌కుమార్, కావూరి ఇమ్మానియేలు, రత్నం తదితరులు పాల్గొన్నారు. మాదిగ జన సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక కలెక్టర్ కార్యాలయం వద్ద ఉన్న బాబూ జగ్జీవన్‌రామ్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంజేఎస్ కో ఆర్డినేటర్ గద్దల వెంకటేశ్వర్లు, కార్యదర్శి అమ్మయ్య, చావల బాలకోటయ్య, నాగేశ్వరరావు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ కొత్తపట్నం యూత్ అధ్యక్షునిగా నాగరాజు



నాగరాజుకు నియామకపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి

కొత్తపట్నం: వైఎస్సార్ సీపీ కొత్తపట్నం గ్రామ యూత్ అధ్యక్షునిగా ద్వారం నాగరాజు నియమించారు. ఆ మేరకు గురువారం రాత్రి జరిగిన యానాదుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం అనంతరం ఒంగోలు ఎమ్మెల్యే, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా నాగరాజుకు నియామక పత్రం అందజేశారు. ఆయనకు పార్టీ కండువా కప్పి అభినందించారు. గ్రామంలో యూత్‌ను ఐక్యం చేసి ఎన్నికల్లో సైనికుల్లా పనిచేయడానికి కృషి చేయాలని బాలినేని సూచించారు. అందరూ బాధ్యతగా పనిచేసి అత్యధిక మెజార్టీతో తనను గెలిపిస్తే రుణం తీర్చుకుంటానని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు చెరుకూరి వీరరాఘవరావు, వ్యవసాయ సొసైటీ అధ్యక్షుడు నాటారు తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ వాయల మోహన్‌రావు, తంబి కాంతారావు, కోడూరి శ్రీనివాసులు, గౌరవరపు శివాజీ, తంబి సురేష్, మోటుపలి బాబు, తంబి వెంకటేశ్వర్లు, రామలింగం సుధాకర్‌రెడ్డి, మరపాల సుధాకర్‌రెడ్డి, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రదాత సీఎం జగన్



సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్న మంత్రి మేరుగు నాగార్జున

- గడప గడపకు మన నాగార్జున అన్న ఎన్నికల ప్రచారం ప్రారంభం
- కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి మేరుగు నాగార్జున

చీమకుర్తి రూరల్ (చీమకుర్తి): పేదల జీవన ప్రమాణాలు పెంచేలా సంక్షేమ పథకాలను అందిస్తూ సంక్షేమ ప్రదాతగా సీఎం జగన్ నిలిచారని సంతనూతలపాడు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి మేరుగు నాగార్జున అన్నారు. చీమకుర్తి పట్టణంలోని 11, 12వ వార్డు పరిధిలో శుక్రవారం 'గడప గడపకు మన నాగార్జున అన్న' ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో మంత్రి మేరుగు నాగార్జున ప్రతి గడపను సందర్శిస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి మరోసారి జగన్‌ను ముఖ్యమంత్రి చేయాలని కోరారు. సంతనూతలపాడు నియోజకవర్గంలో తనకు, బాపట్ల ఎంపీ అభ్యర్థిగా నందిగం సురేష్‌కు ఓటు వేయాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు కిస్టిపాటి శేఖర్‌రెడ్డి, చీమకుర్తి పట్టణ సొసైటీ అధ్యక్షుడు గోపిరెడ్డి ఓబుల్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ గోపవరపు రాజ్యలక్ష్మి, వైస్ చైర్మన్ బాపతు వెంకటరెడ్డి, కముజుల ప్రతాప్‌రెడ్డి, మంచా హరికృష్ణ, మొగిలిచెట్టి వెంకటేశ్వర్లు, సోమా శేషాద్రి, పాటిబండ్ల గంగయ్య మార్కు, తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్లు ధైర్యంగా ఉండాలి

- మళ్లీ వచ్చేది వైఎస్సార్ సీపీ ప్రభుత్వమే
- ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అండగా ఉంటారు
- ఇంటింటి ప్రచారంలో బాలినేని శ్రీకావ్య



మహిళలతో మాట్లాడుతున్న బాలినేని శ్రీకావ్య

ఒంగోలు సబర్బన్: వలంటీర్లు ధైర్యంగా ఉండాలని మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి కోడలు శ్రీకావ్య సూచించారు. మహిళలతో మమేకం–స్త్రీ శక్తితో శచీదేవి కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ఇంటింటి ప్రచారంలో శుక్రవారం రాత్రి ఒంగోలు నగరం 15వ డివిజన్ రామ్‌నగర్ ఏడో లైన్‌లో శ్రీకావ్య పర్యటించారు. ఈ సందర్భంగా వలంటీర్ల పదవులకు రాజీనామాలు చేసిన పలువురు వలంటీర్లు శ్రీకావ్యను కలిశారు. ఆమె వారితో మాట్లాడి మనోస్థైర్యాన్ని కల్పించారు. చంద్రబాబు వలంటీర్ల ఉసురు పోసుకున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయం సాధించి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రెండోసారి ప్రమాణ స్వీకారం చేయడం ఖాయమన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే తొలి సంతకం వలంటీర్ల నియామకం ఫైలుపైనే చేస్తానని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారని గుర్తు చేశారు. ఒంగోలు నగరంలో ఐదేళ్లగా శరవేగంగా అభివృద్ధి జరిగిందన్నారు. ఇక సంక్షేమం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదన్నారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా వైఎస్సార్ సీపీ కరపత్రాలు అందజేసిన శ్రీకావ్య.. రానున్న ఎన్నికల్లో ఎంపీ, ఎమ్మెల్యే రెండు ఓట్లనూ ఫ్యాను గుర్తుపై వేసి బాలినేని శ్రీనివాసరెడ్డి, చెవిరెడ్డి భాస్కరరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో 15వ డివిజన్ కార్పొరేటర్ చింతపల్లి గోపీచంద్, రాంనగర్ హౌసింగ్ సొసైటీ చైర్మన్ వాకా రంగారెడ్డి, డివిజన్ అధ్యక్షుడు ఆనం శ్రీనివాసులరెడ్డి, మల్లవరపు అంజిరెడ్డి, ఎస్‌డీ ఇస్మాయిల్, చైతన్య, పసుపులేటి ఆదిలక్ష్మి, శివాజీ, దాకా శేషిరెడ్డి, వాకా అంజమ్మ, వాకా శేషిరెడ్డి, సుమతి, వాకా శేషమ్మ, మేకల రమణమ్మ, ఎం.విజయలక్ష్మి, ఆనం ప్రవీణ్‌కుమార్, ఎం.పేరమ్మ, షకీలా, శ్రీలక్ష్మి, రమ, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలోకి చేరికలు



వైఎస్సార్ సీపీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బాలినేని ప్రణీత్‌రెడ్డి

- మడనూరు పెదపట్టపుపాలెంలో వైఎస్సార్ సీపీలో చేరిన 70 కుటుంబాల యువకులు
- పార్టీ కండువాలు వేసి ఆహ్వానించిన వైఎస్సార్ సీపీ యువనేత బాలినేని ప్రణీత్‌రెడ్డి

ఒంగోలు: కొత్తపట్నం మండలం మడనూరు పెద్దపట్టపుపాలెంలో టీడీపీ, జనసేనకు బలమైన షాక్ తగిలింది. ఆ పార్టీలకు చెందిన దాదాపు 70 కుటుంబాల యువకులు వైఎస్సార్ సీపీలో చేరారు. ఒంగోలులోని బాలినేని నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ యువ నాయకుడు బాలినేని ప్రణీత్‌రెడ్డి వారందరికీ పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బాలినేని ప్రణీత్‌రెడ్డి మాట్లాడుతూ 30 రోజులు తమ కోసం కష్టపడాలని, ఆ తర్వాత మీ కోసం 5 సంవత్సరాలు మేము కష్టపడతామని హామీ ఇచ్చారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో సంక్షేమ పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లే సచివాలయ వ్యవస్థ అందుబాటులో ఉంటే.. చంద్రబాబు హయాంలో జన్మభూమి కమిటీల సిఫార్సుల కోసం వారి ఇళ్ల వద్దకు జనం తిరగాల్సిన పరిస్థితులు ఉండేవన్నారు. అందువలన మంచి చేసిన వారికి అండగా ఉండేందుకు త్వరలో జరిగే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని, ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని కోరారు. కార్యక్రమంలో కొత్తపట్నం ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి, మాజీ ఎంపీపీ వాయల మోహన్‌రావు, నాయకులు వీరారెడ్డి, కొండయ్య కాపు, నిరంజన్, పొన్నపూడి శ్రీను, పొన్నపూడి జాలయ్య, కోటంగారి హరి, సున్నపుగుంట శివాజీ, పి.చిరంజీవి, ఆవుల పోలయ్య, కాదూరి హరి, కాదూరి మురళి, పి.వెంకట్రావు, టి.హరికృష్ణ, పి.మహేష్, ఎస్.సుబ్రహ్మణ్యం, పి.నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో నీరు ఎక్కువగా తాగాలి



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్

- చలివేంద్రాన్ని ప్రారంభించిన కలెక్టర్ దినేష్‌కుమార్

ఒంగోలు అర్బన్: వేసవిలో ఎండలు పెరుగుతున్న దృష్ట్యా శరీరం డీహైడ్రేషన్‌కు గురికాకుండా చూసుకోవాలని, అందుకు ఎక్కువగా తాగునీరు, ద్రవ పదార్థాలు తీసుకోవాలని కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ అన్నారు. కలెక్టరేట్ యంత్రాంగం నిర్వహణలో ప్రకాశం భవనంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శుక్రవారం కలెక్టర్ ప్రారంభించారు. జిల్లా వ్యాప్తంగా చలివేంద్రాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకున్నామన్నారు. స్వచ్ఛంద సంస్థలు, స్థానిక సంస్థల సమన్వయంతో చలివేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో డీఆర్‌ఓ శ్రీలత, కలెక్టరేట్ ఏఓ శ్రీకాంత్ కేదార్‌నాథ్, ఈ విభాగం సూపరింటెండెంట్ నాగిరెడ్డి, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, కలెక్టరేట్ అధికారులు పాల్గొన్నారు.

తాగునీటి పైప్‌లైన్ పనులు ప్రారంభం



తాగునీటి పైప్‌లైన్ పనులను ప్రారంభిస్తున్న ఎంపీటీసీ తిరుపతమ్మ

కొత్తపట్నం: గత నెలలో శంకుస్థాపన చేసిన తాగునీటి పైప్‌లైన్ పనులను శుక్రవారం కొత్తపట్నం ఎంపీటీసీ సభ్యురాలు చలంచర్ల తిరుపతమ్మ ప్రారంభించారు. జలజీవన్ మిషన్ ద్వారా రూ.67 లక్షలు మంజూరయ్యాయని, ఎస్టీకాలనీలు డీడీ, డీటీ, చాకిరేవుమిట్టకాలనీలకు తాగునీటి సమస్య లేకుండా చేసేందుకు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి సహకారంతో నిధులు మంజూరు చేశారని చెప్పారు. వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా పైపులైన్ పనులు పూర్తి చేస్తామన్నారు. మూడు కాలనీలకు రూ.24 లక్షలతో ఓవర్‌హెడ్ ట్యాంక్, రంగాయపాలెం నుంచి ట్యాంక్ వరకు రూ.43 లక్షలతో పైప్‌లైన్ వేయడం జరుగుతుందన్నారు. అంతేగాకుండా ప్రతి ఇంటికి ఉచితంగా కుళాయి కూడా ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయుడు శ్రీను, పొన్నం చంద్ర, కత్తి వెంకటేశ్వర్లు, మున్నం హరిబాబు, నాయుడు శ్రీమన్నారాయణ, బాపట్ల వెంకట్రావు, నాయుడు సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో ఉగాది సంబరాలు

ఒంగోలు సిటీ: నగరంలోని వాసవీ క్లబ్, ఐఈసీ అధికారి కనమర్లపూడి హరిప్రసాద్ మిత్రబృందం ఆధ్వర్యంలో ఉగాది సంబరాలు నిర్వహించనున్నట్లు క్లబ్ సభ్యులు తెలిపారు. స్థానిక ఏనుగుచెట్టు వద్ద ప్రమీల విహార్‌లో శుక్రవారం సాయంత్రం వాసవీక్లబ్స్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. క్లబ్ సభ్యులు మాట్లాడుతూ ఈ నెల 9వ తేదీ సాయంత్రం శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకలను సౌత్ బైపాస్‌లో గల డి–6 ఎక్సాటికా కళ్యాణ మండపంలో పట్టణంలోని వాసవీ క్లబ్స్, ఒంగోలు, ఒంగోలు విజన్, మహిళా విజన్, ఒంగోలు సిటిజన్స్, కేసీజీఎఫ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ వేడుకల్లో పంచాంగ శ్రవణం, సింగర్స్ శ్రీ కృష్ణ, గీతామాధురిలచే పాటకచేరి, హైపర్‌ఆది జబర్దస్త్ టీంతో కామెడీ షో నిర్వహిస్తున్నామని, అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ కనమర్లపూడి ప్రసాదరావు, రీజినల్ చైర్మన్ రంగస్వామి, డిస్ట్రిక్ అడ్మినిస్ట్రేషన్ ఇన్‌చార్జి చంద్ర, మువ్వల నాగరాజు, వాసవీ ప్రియదర్శిని, తదితరులు పాల్గొన్నారు.

వేగవంతంగా పదో తరగతి మూల్యాంకనం



మూల్యాంకన కేంద్రంలో విధులను పర్యవేక్షిస్తున్న డీఈవో డి.సుభద్ర, ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ శివకుమార్

- నిర్ణీత గడువులోగా ముగించేందుకు ప్రత్యేక చర్యలు
- వేసవి దృష్ట్యా మూల్యాంకన కేంద్రంలో ప్రత్యేక సౌకర్యాలు

ఒంగోలు: పదో తరగతి మూల్యాంకన ప్రక్రియ వేగవంతంగా జరుగుతోంది. స్థానిక డీఆర్‌ఆర్‌ఎం ఉన్నత పాఠశాలలో ఈ నెల 1న ప్రారంభమైన మూల్యాంకన ప్రక్రియలో భాగంగా జిల్లాకు రూ.2.10 లక్షల జవాబు పత్రాలు చేరాయి. దీంతో వాటి మూల్యాంకనానికి 990 మంది సిబ్బందిని నియమించారు. అనూహ్యంగా శుక్రవారం, ఆదివారం రోజుల్లో ఎన్నికల శిక్షణకు మూల్యాంకనం చేస్తున్న సిబ్బంది సగం మంది హాజరుకావాల్సి వచ్చింది. మరో వైపు మూల్యాంకన ప్రక్రియ ఈ నెల 8వ తేదీతో ముగించాల్సిందేనని పాఠశాల విద్యాశాఖ నుంచి ఆదేశాలు వచ్చాయి. దీంతో అనుకున్న దానికంటే దాదాపు 400 మందిని అదనంగా మూల్యాంకనానికి హాజరుకావాలని ఆదేశించారు. హాజరుకాని 274 మందికి మెమోలు జారీచేశారు. ఇక మూల్యాంకన కేంద్రంలో వేసవిని దృష్టిలో ఉంచుకుని చల్లటి నీరు అందుబాటులో ఉంచారు. క్యాంటీన్ సౌకర్యం కూడా బాగుందంటూ ఉపాధ్యాయుల నుంచి ప్రశంసలు లభిస్తున్నాయి. మరోవైపు భోజన సమయంలో కూడా మంచి క్లాత్ టెంట్లు ఏర్పాటు చేయడంతో కాస్త ప్రశాంతంగా భోజనం చేయడానికి అవకాశం కలిగింది. ఈ సందర్భంగా డీఈవో డి.సుభద్ర శుక్రవారం మూల్యాంకన కేంద్రం వద్ద మీడియాతో మాట్లాడుతూ శుక్రవారం సగం మంది ఎన్నికల శిక్షణకు వెళ్లారని, గురువారం 35 వేల జవాబు పత్రాలు మూల్యాంకనం చేస్తే శుక్రవారం 18 వేలకు మాత్రమే పరిమితం కావాల్సి వచ్చిందని అన్నారు. శనివారం మరో 35 వేల పత్రాలు మూల్యాంకనం జరిగితే.. ఆదివారం సగం మంది మాత్రమే అందుబాటులో ఉండటం, సోమవారం మధ్యాహ్నానికి మూల్యాంకనం ముగించాల్సి ఉన్నందున అందుకు తగ్గట్లు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. మూల్యాంకన కేంద్రానికి గైర్హాజరైన వారికి మెమోలు జారీచేశామని, వారు ఇచ్చిన సమాధానాలను పరిశీలిస్తున్నామని అన్నారు. నిర్లక్ష్యంగా గైర్హాజరైతే శాఖాపరమైన చర్యలు తప్పవన్నారు. ఈ సందర్భంగా క్యాంపు నిర్వహణలో సహాయ పరీక్షల కమిషనర్ శివకుమార్, డిప్యూటీ క్యాంపు ఆఫీసర్ టి.కిషోర్‌బాబు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారంటూ వారి సేవలను ప్రశంసించారు.

సంక్షేమ పథకాలతో సంతోషంగా ప్రజలు



పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న బాలినేని ప్రణీత్‌రెడ్డి, నాయకులు

ఒంగోలు అర్బన్: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, వలంటీర్, సచివాలయ వ్యవస్థలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని పార్టీ యువనేత బాలినేని ప్రణీత్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వ పథకాలు, సేవలు ప్రజల ఇంటి వద్దకే అందాయని, దీంతో ప్రజలంతా వైఎస్సార్ సీపీ వెంటే ఉన్నారని స్పష్టం చేశారు. స్థానిక 31వ డివిజన్ వడ్డిపాలెంలో కార్పొరేటర్ తన్నీరు నాగజ్యోతి, నాగేశ్వరరావు, పార్టీ డివిజన్ అధ్యక్షుడు స్వరూప్, ఇటీవల టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరిన స్థానిక నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పార్టీ డివిజన్ కార్యాలయాన్ని శుక్రవారం రిబ్బన్ కట్ చేసి ప్రణీత్‌రెడ్డి ప్రారంభించారు. డివిజన్‌కు వచ్చిన యువనాయకుడికి వారంతా ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రణీత్‌రెడ్డి మాట్లాడుతూ డివిజన్‌లో టీడీపీ జెండా మోసేందుకు ఒక్కరు కూడా లేరన్నారు. ఇదేవిధంగా నగరంలోని అన్ని డివిజన్లలో టీడీపీ నుంచి పెద్ద ఎత్తున వైఎస్సార్ సీపీలోకి వచ్చేందుకు స్థానిక నాయకులు సిద్ధంగా ఉన్నారన్నారు. చంద్రబాబు కేవలం అధికారం కోసం ప్రజలను ఇబ్బంది పెడుతున్నారన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బడుగు ఇందిర, కాకుమాను సునీల్‌రాజ్, తమ్మిశెట్టి బసవయ్య, తమ్మిశెట్టి శివకృష్ణ, కొండలు, శ్రీను, పెద్ద ఎత్తున స్థానిక ప్రజలు పాల్గొన్నారు.